అర్హులందరికీ పథకాలు అందాలి

జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

బయ్యారం, జనవరి 2: అభయ హస్తం పేరుతో ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలు అర్హులందరికీ తప్పకుండా అదేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అభయహస్తం ఆరు గ్యారెంటీలు, దరఖాస్తు విధానంపై అధికారులు ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటమ్మ, తహసీల్దార్ ఇమ్మానియల్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజారెడ్డి, కుమారి, ఉపసర్పంచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు

'గిరిజన హక్కులకు భంగం కలిగించొద్దు'

బయ్యారం, జనవరి 2: గిరిజనుల హక్కులకు భంగం కలిగించే చర్యలు మానుకోవాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కోర్సం నరేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు, ఖనిజ వనరులపై పూర్తి హక్కు, విద్యలో రిజర్వేషన్ వంటివి రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించి చట్టాలు తీసుకొచ్చారని అన్నారు. గిరిజనేతరులు గిరిజన చట్టాలను ఉల్లంఘించి భూములు దోచుకుంటున్నారని, అక్రమంగా భవంతులు కడుతూ, వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. వీటిని కప్పిపుచ్చుకోవడం కోసమే గిరిజనేతరులంతా ఏకమై రిలే నిరాహార దీక్షల పేరుతో రాజ్యాంగ చట్టాలపై అసత్య ఆరోపణలు చేస్తూ, అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జంపయ్య, కోటేశ్వరరావు, ఆరెం కిషిందర్, కృష్ణ, రామ్మూర్తి, సాగర్, బాబురావు పాల్గొన్నారు.

దంతాలపల్లి: క్యూలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఇనుగుర్తి: క్యూలో బారులు తీరిన ప్రజలు

'ప్రజాపాలన'కు జనం బారులు

సరిపడా కౌంటర్లు లేక, దరఖాస్తులు అందక ప్రజల ఇబ్బందులు

ఇనుగుర్తి, డిసెంబర్ 2 : ఇనుగుర్తి మండల కేంద్రంలో 2,355 కుటుంబాలుండగా, ప్రభుత్వం చెప్పినట్లు ప్రతి వంద కుటుంబాలకు ఒకటి చొప్పున కౌంటర్లు ఏర్పాటు చేయాలి. కానీ, అధికారులు 17 కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేశారు. వాటిలో కూడా సిబ్బంది కొరత కారణంగా నాలుగు కౌంటర్లను ఖాళీగా వదిలేశారు. 13 కౌంటర్లలోనే దరఖాస్తులు స్వీకరించడంతో ప్రజలు బారులు తీరారు. మరి కొంతమంది దరఖాస్తులు అందుబాటులో లేక ఇబ్బందిపడ్డారు. ఇదే విషయమై ఇనుగుర్తి తహసీల్దార్ సూర్యనారాయణను వివరణ కోరగా, మండల కేంద్రంలో 24 కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, సిబ్బంది కొరత కారణంగా 13 మాత్రమే పెట్టామని, మరో నాలుగు ఖాళీగా వదిలేశామన్నారు. దరఖాస్తు ఫారాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అడుగగా, తమకు వచ్చిన కాడికి ఇచ్చామన్నారు. మండలానికి 5వేల ఫారాలు తక్కువ పడ్డాయని, వారు జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జిరాక్స్ సెంటర్లలో దరఖాస్తులు అమ్మితే కేసులు పెడతామని హెచ్చరించారని అడుగగా, వారే ఇంటర్‌నెట్‌లో ఫారాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

దరఖాస్తుల్లో స్పష్టత కరువు

తొర్రూరు: ఆరు గ్యారెంటీల దరఖాస్తుల్లో సేకరించే కుటుంబాల వివరాల్లో స్పష్టత లేదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు డొనికెన కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుదారుల వివరాల్లో ఇంటి యజమాని, ఇంటి పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఉప కులాలు అడగలేదన్నారు. చిరునామాలో ఆధార్ కార్డులోని చిరునామాలో కాకుండా వేరే చిరునామాలో నివసించే వారి విషయంలో స్పష్టత లేదన్నారు. మహాలక్ష్మి పథకంలో రూ.2500 ఆర్థిక సాయం విషయంలో ఒక ఇంటిలో ఎంతమందికి ఇస్తారో.., ఎంత వయస్సు వారికి ఇస్తారో, యే పనులు చేసే వారికి ఇస్తారో, వ్యక్తి ద్వారా ఇస్తారా, బ్యాంక్ ద్వారా ఇస్తారా చెప్పలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారి ప్రస్తుత నివాసం వివరాలు అడగలేదన్నారు. సొంత ఇంటి స్థలం ఉంటే ఎన్ని గజాలు ఉండాలో చెప్పలేదన్నారు. జత పరచాల్సిన ప్రతుల్లో ఇంటి యజమాని ఆధార్‌కార్డు ఒక్కటి చాలా,లేక కుటుంబ సభ్యులందరి ఆధార్‌కార్డు జిరాక్స్ జత పర్చాలో చెప్పలేదన్నారు.

దంతాలపల్లిలో అవస్థలు..

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల, బొడ్లాడ, దంతాలపల్లి, దాట్ల గ్రామాల్లో మంగళవారం అధికారులు ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరించారు. వంద మందికి ఒక కౌంటర్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, అధికారులు నాలుగు మాత్రమే ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. మండల కేంద్రంలో 15 కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆరు మాత్రమే పెట్టడంతో మహిళలు గంటల తరబడి లైన్లలో నిలబడి అవస్థలు పడ్డారు. దరఖాస్తు చేసేందుకు తాము హైదరాబాద్, మద్రాస్, సూరత్ నుంచి వచ్చామని, ఇక్కడికి వచ్చిన తర్వాత ఇప్పుడు దరఖాస్తులు లేవంటే తమ పరిస్థితి ఏంటని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. దరఖాస్తులు దొరక్క కొంతమంది ఇబ్బందిపడితే.., క్యూ లైన్లలో మరికొంత మంది ఇబ్బంది పడ్డారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

పెద్దవంగర, జనవరి 2 : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మంచి లక్ష్యంతో చదవాలని వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేశ్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన బొమ్మకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్, ఐదుగురు పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లీలాశోభ, ఉపాధ్యాయులు రహెమాన్, భాస్కర్‌రెడ్డి, కృష్ణ, సురేశ్, వహీద్‌పాషా, అమర్, సీఆర్పీ రంగయ్య, సంస్థ ప్రతినిధి మన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం, జనవరి 2: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్, పరంకుశం శ్రీహరి, నర్సయ్య, డాక్టర్ చంద్రశేఖర్, యర్నం శ్రీరాములు, చింత కరుణాకర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

చిన్నగూడూరు, జనవరి 2: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. హచ్యానాయక్‌కు గేదె ఆకేరు శివారులోని వ్యవసాయ పొలాల్లోకి మేత కోసం వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ కరెంటు తీగలు తగిలి షాక్‌తో మృతి చెందింది. సుమారు రూ.50 వేల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని హచ్యానాయక్ కోరాడు.

ఆకుమచ్చ, పండాకు తెగులు నివారణకు చర్యలు

నర్సింహులపేట, జనవరి 2: మిరపలో ప్రస్తుతం ఆకు మచ్చ, పండాకు తెగులు వస్తున్నదని, దీని నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తొర్రూరు డివిజన్ హెచ్‌వో రాకేశ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో మిరప తోటను పరిశీలించి మాట్లాడారు. ఆకులపై మచ్చలు ఏర్పడి పండువారి రాలిపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు అంట్రాకల్ 2 గ్రాములు లీటర్ నీటికి, లేదా కబ్రియోటాప్ 3గ్రాములు లీటర్ నీటికి, లేదా కస్టోడియా గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ, రైతులు నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

ఉత్తమ సేవ పతకానికి ఏఎస్సై సదయ్య ఎంపిక

కురవి, జనవరి 2: కురవి పోలీసు స్టేషన్ ఏఎస్సై జె సదయ్య ఉత్తమ సేవ పతకానికి ఎంపికయ్యారు. జనవరి 26న ఆయన ఉత్తమ సేవ పతకాన్ని అందుకోనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదుగురు మాత్రమే ఎంపికయ్యారు.

అయోధ్యరాముడి అక్షింతల ఊరేగింపు

డోర్నకల్, జనవరి 2: శ్రీ రామ జన్మ భూమి తీర్థక్షేత్రం అయోధ్య నుంచి తీసుకొచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలను మంగళవారం ఉయ్యాలవాడ గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, సర్పంచ్ నున్న జయలక్ష్మి, భాగం నర్సింహారావు , నున్న జగన్, కోటేశ్వరావు, భక్తులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీమతి కొండా @ కోమటి సృజన, W/o కొండా హనుమాన్ ప్రసాద్, జ్యోతి రెసిడెన్సీ, కాకతీయ కాలనీ, హనుమకొండ గారి తండ్రి గారైన కోమటి వీరస్వామి, S/o సమ్మయ్య, గ్రా|| & మం|| శాయంపేట, జి|| హన్మకొండ వాస్తవ్యులు వయోభారం తీవ్రమైన అనారోగ్య సమస్యలతో అవసానదశలో ఉన్నాడు.

ఎవరైన నా క్లయింటు తండ్రి కోమటి వీరస్వామి గారితో ఏమైనా లావాదేవిలు, క్లెయిమ్‌లు, లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల నేటి నుండి (7) రోజులలో క్రింది అడ్రస్సు వారికి లిఖిత పూర్వకముగా తగు సాక్ష్యాధారాలతో తెలియజేయగలరు. లేని యెడల ఎవ్వరికి ఎలాంటి లావాదేవిలు, ఆక్షేపణలు, క్లెయిమ్‌లు గాని లేవని భావించి భవిష్యత్తులో ఏకైక వారసురాలిగా నా క్లయింట్ తీసుకునేదే తుది నిర్ణయముగా భావించాల్సి వస్తుందని ఇందుమూలముగా తెలియజేయనైనది.

సం/- మేరుగు శ్రీనివాస్ అడ్వకేట్
ఇ.నెం. 3-570/1, వెల్లంపల్లి రోడ్, పరకాల,
జి|| హనుమకొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

కేసముద్రం/గూడూరు/ఇనుగుర్తి, జనవరి 2 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల, నారాయణపురం, కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, పెనుగొండ , వెంకటగిరి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలు జరుగగా, కేసముద్రం స్టేషన్, విలేజ్, కల్వల గ్రామాల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొన్నారు. అలాగే ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులను స్వీకరించారు. గూడూరు మండలంలోని గూడూరు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ ఆరు గ్యారెంటీలను అందిస్తామని, సంయమనం పాటించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉండేందుకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, మెగా డీఎస్సీ కూడా త్వరలో నిర్వహిస్తుందన్నారు. గత ఎన్నికల్లో తమకు ఉద్యోగులు మద్దతుగా నిలిచారని, సీపీఎస్ విధానం, జీవో 370ను రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావుల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు గంట సంజీవరెడ్డి, భట్టు శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ గంట అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ దస్రూనాయక్, బండారు వెంకన్న, చిలువేరు సమ్మయ్యగౌడ్, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, డీఎల్‌పీవో గంగాభవాని, ఎంపీడీవో రవీంద్రారావు, ఇనుగుర్తిలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, జిల్లా నోడల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీవో రవీందర్‌రావు, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, తహసీల్దార్ తోట సూర్యనారాయణ, కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్, సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీటీసీలు పింగిలి రజితాశ్రీనివాస్, తమ్మడపల్లి రజినీకుమార్, గూడూరులో జడ్పీ సీఈవో రమాదేవి, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీవో రోజారాణి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సూర్యనారాయణ, సర్పంచ్ నూనావత్ రమేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసీం, ఎంపీటీసీలు కత్తి స్వామి, రాధిక తదితరులు పాల్గొన్నారు.


గూడూరు: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

కేసముద్రం: కోతుల సమస్య పరిష్కరించాలని ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న రైతు దామోదర్

కోతుల సమస్య పరిష్కరించాలని కల్వలలో ఫ్లెక్సీ ప్రదర్శన

కల్వల గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతుండగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన రైతు గుండు దామోదర్ కోతుల సమస్యను పరిష్కరించాలని ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. గ్రామంలో పంట పొలాలను కోతులు నాశనం చేస్తున్నాయని, శాశ్వత పరిష్కారం చూపాలని కోరాడు. వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయని, దీంతో పెట్టుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, జనవరి 2: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి స్పష్టం చేశారు. తొర్రూరు మున్సిపాలిటీలోని 14వ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన దరఖాస్తుల ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. జనవరి 6 వరకు జరిగే ప్రజాపాలన విజయవంతం చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజాపాలన సాగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా పని కోసం అధికారులు డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, లంచాలు తీసుకున్నట్లు తేలితే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, తూనం రోజ, భూసాని రాము, నర్కూటి గజానంద్, దొంగరి రేవతి, గుగులోత్ శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగుతాం

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగుతామని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీయశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర కంఠమహేశ్వర గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తప్పకుండా నెరవేరుస్తామన్నారు. గౌడ గీత కార్మికులు కోరినట్లుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. సంఘ అధ్యక్షుడు నిమ్మల శేఖర్‌గౌడ్, గీతా కార్మిక సంఘ అధ్యక్షుడు జలగం స్వామి గౌడ్, సొసైటీ గౌరవాధ్యక్షుడు చీకటి రమేశ్ గౌడ్, పరపతి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు రావుల యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ఓంప్రకాశ్‌గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తిగౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, గోపా మండల అధ్యక్షుడు యాకయ్యగౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సు ధాకరాచారి, ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డితో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రప్రకాశ్, ఆర్థిక కార్యదర్శి ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, నాయకులురమేశ్, వెంకన్న పాల్గొన్నారు. తొర్రూరులో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

తొర్రూరు మున్సిపాలిటీ 14వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య

ప్రశంసా పత్రాన్ని చూపుతున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

'జాతీయస్థాయి అథ్లెటిక్స్'కు వ్యాయామ ఉపాధ్యాయుడి ఎంపిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 2 : మండలంలోని ఈదులపూసపల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు మహంకాళి వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం వీరయ్య తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారని, ఫిబ్రవరి 8 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో జరిగి జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసాపత్రంతో వ్యాయామ ఉపాధ్యాయుడిని అభినందించారు.

సీతారామచంద్రస్వామి అక్షింతల పంపిణీ

దంతాలపల్లి జనవరి 2 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీ సీతారామ అక్షింతలతో మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక సీతారామాలయంలో అక్షింతలతో ప్రత్యేక పూజలు చేసి ఊరూరా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు చీకటి మహేశ్, అల్లం సాయికుమార్, గుగులోత్ రవి, రాణిరెడ్డి, శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

గార్ల, జనవరి 2: ప్రభుత్వ అనుమతి లేకుండా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా వెంచర్ల వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అక్రమ వెంచర్లను రద్దుచేసి, కంఠం భూములు స్వాధీనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, నర్సింహారావు, కోటి, జనార్దన్, రాములు, లోకేశ్ పాల్గొన్నారు.

కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

పూర్తి వివరాలు నమోదు చేయాలి : కలెక్టర్

కొత్తపేట ప్రజాపాలన సభలో దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేస్తున్న కలెక్టర్ శశాంక

బయ్యారం, జనవరి 2 : ప్రజాపాలనలో భాగంగా అందించే దరఖాస్తుల్లో ప్రజలు తమ పూర్తి వివరాలను పొందుపర్చాలని కలెక్టర్ శశాంక సూచించారు. మంగళవారం ఆయన బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులను నింపడంలో ప్రజలకున్న సందేహాలు అధికారులు నివృత్తి చేయాలన్నారు. అదేవిధంగా దరఖాస్తు ప్రతులు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా, దరఖాస్తు నింపినందుకు డబ్బులు వసూలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎస్సై ఉపేందర్‌కు సూచించారు. ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరేందర్, బాలరాజు, సర్పంచ్ మమత, వైస్ ఎంపీపీ గణేశ్, ఎంపీటీసీ ఉపేంద్ర, సెక్రటరీ అలీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: ఆరు గ్యారెంటీలకు ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ షఫియొద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన బ్రాహ్మణపల్లిలక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ దీపికారెడ్డి, ఎంపీవో హరిప్రసాద్, సెక్రటరీ కుమారస్వామి పాల్గొన్నారు.

కురవిలో..

కురవి: ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీల కోసం కురవి మండల కేంద్రంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరభద్రం, బానోత్ రమేశ్, బటగాని శ్రీనివాస్, బాదే వీరభద్రం పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: గార్ల మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మంగళవారం జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి ప్రారంభించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, సర్పంచ్ బన్సీలాల్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఏవో రామారావు, ఎంపీవో రజిని పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : ప్రజలు ఆందోళన చెందొద్దని ప్రతి ఒక్కరి దరఖాస్తులు తీసుకుంటామని ప్రజా పాలన టీం లీడర్లు ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ రాజు అన్నారు. మంగళవారం వారు మండలంలోని కాస్యతండా, ఎర్రబెల్లిగూడెం, ఆలేరు, రామన్నగూడెం గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, పార్థసారధి, రామన్నగూడెం ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సింహులపేట, పడమటిగూడెం, రూప్లాతండా, కౌసల్య దేవిపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రజితారెడ్డి, యాదలక్ష్మి, లక్ష్మి, రజిత అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సోంలాల్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర : మండలంలో పెద్దవంగర, చిట్యాలలో ఉదయం ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, మధ్యాహ్నం చిన్నవంగర, ఉప్పరగూడెం గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఆరుగ్యారెంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మి, జమున, శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఖుర్షీద్, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండలంలోని జయ్యారం, మేఘ్యాతండా గ్రామాల్లో ఆరు గ్యారెంటీల కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార మహబూబ్‌అలీ, ఎంపీడీవో శ్యాంసుందర్, మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ, వెన్నారం, పెరుమాండ్ల సంకీస, చిల్కోడు గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

మహబూబాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ శశాంకకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కలెక్టరేట్‌లో ఆయనను పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. మొక్కలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డీవో సన్యాసయ్య, ఆర్అండ్‌బీ ఈఈ తానేశ్వర్, ఏఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, సహకారశాఖ అధికారి ఖుర్షీద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేశ్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డీపీవో హరిప్రసాద్, మత్స్యశాఖ అధికారి నాగమణి, బీసీ సంక్షేమశాఖ అధికారి నర్సింహస్వామి, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వీ శ్రీనివాస్, కోశాధికారి మైస రోహిత్, నాగబ్రహ్మచారి, ఉషారాణి, వీరూనాయక్, సాబీర్, ఉపేందర్, అరుణ్, సురేశ్, రాందాస్, సీసీ రవీందర్ తదితరులు ఉన్నారు.

తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నెల్లికుదురు, జనవరి 2 : మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి, జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి పీరామారావు అన్నారు. మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏసీఈజీ మందుల శ్రీరాములుతో కలిసి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, పాఠశాల నిర్వహణ రికార్డులను, విద్యార్థుల ఎఫ్‌ఏ-1, ఎఫ్‌ఏ-2, ఎస్‌ఏ-1 మార్కులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా..?, వెనకబడి విద్యార్థులపై ఎలాంటి శ్రద్ధ తీసుకుంటున్నారనే విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాందాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

6న మాల మహానాడు రాష్ట్రస్థాయి సమావేశం

తొర్రూరు, జనవరి 2: హైదరాబాద్‌లో ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పొలిట్‌బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సంఘం డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో సంఘం భవిష్యత్ కార్యాచరణ, రూపొందిస్తామన్నారు. అనంతరం జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేశ్, జిల్లా ప్రచార కార్యదర్శి చెదల యాకాంతం, డివిజన్ నాయకులు ఎనమాల రాకేశ్, మండల నాయకులు అనపర్తి నాగేశ్, గార అనిల్, ధర్మయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్